



# ఖమ్మం గుమ్మంలో అధునాతన హాస్పిటల్

# కేజీహెచ్

## అట్టహాసంగా ప్రారంభించిన ప్రముఖులు

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం శ్రీరక్ష హాస్పిటల్స్ అధినేత డా.జీవీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్‌లో అధునాతన సర్జికల్ గ్యాస్ట్రో, లివర్, అడ్వాన్స్‌డ్ ల్యాపరోస్కోపిక్ సర్జరీలు, జీర్ణకోశ వ్యాధులకు ఆధునిక చికిత్స లు నిర్వహించేలా ఆధునిక హంగులతో కేజీ హెచ్ (ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్)నుఆదివారం జిల్లా ప్రముఖుల చేత అట్టహాసంగా ప్రారంభిం చారు. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్య క్షులు తాతా మధుసూదన్, రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డా.తుమ్మల యుగందర్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్‌రెడ్డి, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాధు రమేష్‌రెడ్డి, మద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్ర ప్రదీప్, ఖమ్మం నగరానికి చెందిన వైద్యులు డా.కంభంపాటి నారాయణరావు , డా.కే.గురునాథరావు, డా.కూరపాటి ప్రదీప్ కుమార్, డా.వేము గంగరాజు, డా.వాసిరెడ్డి రామ నాథం, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు ఆవుల అశోక్, డా.బొలికొండ శ్రీనివాసరావు, డా.సతీష్‌బాబు, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, టీయూ డబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారా యణ, పలువురు సీనియర్ జర్నలిస్టులు, న్యాయవాది బిచ్చాల తిరుమలరావు, పిట్టల నాగేశ్వరరావు, హెచ్‌సీయూ స్టూడెంట్ యూని యన్ లీడర్ రాకేష్ దత్తా, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, పద్మశాలీ సంఘం రాష్ట్ర, జిల్లా నాయ కులు, తదితర ప్రముఖులు శ్రీరక్ష హాస్పిటల్స్ మెడికల్ సూపరింటిండెంట్ డా. షేక్ ఏడు కొండలు, వారి సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు. భారీగా హాజరై డా.జీవీని వారి బృం దానికి శుభాకాంక్షలు తెలిపారు.

**వైజాగ్ కేజీహెచ్‌లా వర్ధిల్లాలి.. ప్రముఖుల ఆకాంక్ష**

రెండున్నర దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా ప్రజలకు తన వైద్య సేవలు అందిస్తున్న డా.జీవీ, వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో లాంచనంగా ప్రారంభించుకున్న ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ (కేజీహెచ్) వైజాగ్‌లోని కింగ్‌జార్జ్ హాస్పిటల్ లాంటి ఘనతను సాధించాలని ముఖ్యఅతిథులు అంతా అభిలషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డా.జీవీ సారధ్యంలో ఇప్పటికే శ్రీరక్ష హాస్పిటల్, శ్రీరక్ష చారిటీ, రిహాబ్ బుద్ధ లాంటి ప్రతిష్టాత్మక సేవా కార్యక్రమాలను నిర్వహి స్తు ప్రజలకు అండగా నిలుస్తున్నారని, ఈ క్రమం లోనే తాజాగా కేజీహెచ్‌ను ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు.

**ప్రపంచాన్ని వణికిస్తున్న వ్యాధులపై కేజీహెచ్ సమర శంఖం పూరించాలి...**

పేగులు బాగుంటే..శరీరం బాగుం టుంది.. లివర్ బాగుంటే జీవితం బాగుంటుం ది.. అనే సరికొత్త ఆరోగ్య నినాదంతోఖమ్మం గుమ్మంలో ఆధునాతన వైద్యశాల ఖమ్మం కేజీ హెచ్ హాస్పిటల్ అందు బాటులోకి వచ్చిం ది. మేనేజింగ్ పార్ట్నర్ డా.జీవీ, అడ్డినిస్ట్రేషన్ డైరెక్టర్ గా ఆరుణ గోగి రెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్‌గా స్వాతిరెడ్డి పరుపాటి కేజీహెచ్‌లో బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. కాగా ఖమ్మం కేజీహెచ్ హాస్పిటల్ లో మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ మేనేజింగ్ పార్ట్నర్‌గా డా.ముది రెడ్డి అనిమేష్‌రెడ్డి, ప్రసూతి, గైనకాలజిలో గోల్డ్ మెడలిస్టు (ఎండో గైనకాలజీ, ల్యాపరోస్కోపిక్, హిస్టిరోస్కోపిక్ సర్జన్, ప్రపంచ ప్రఖ్యాత ల్యాపరోస్కోపిక్ సర్జన్ డా.పళనివేలు దగ్గర శిక్షణ పొందిన డా.విష్ణుప్రియ, మెడికల్ ఆంకాలజీ ఈసీఎంఓ కన్సల్‌టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, హిమటాల జిస్ట్, బీఎంటీ ఫిజీషియన్, కిమ్స్ గచ్చిబౌలి డా.అభిలాష్‌రెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, ట్రీట్మెంట్ శస్త్ర చికిత్సలు, కిడ్నీ, దయాలసిస్, ఆధునిక దయాలసిస్ సెంటర్, నెఫ్రాలజీ సేవలు, యూరాలజీ, కిడ్నీ రాళ్లు, ప్రోస్టేట్ సమస్యలు, యూరాలజీ శస్త్ర చికిత్సలు, ఎండో స్కోపీలో ఆధునాతన వైద్య సేవలు అందుబాట ులో ఉంటాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కాలేయ వ్యాధులు ప్రాచీన కాలం నుండి మానవాళిని వేధిస్తున్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు (హెపటైటిస్), మద్యం సేవనం, ఇటీవలి కాలంలో జీవనశైలి మార్పుల వల్ల వచ్చే ఫ్యాటీ లివర్ ప్రధాన కారణా లు. ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి సుమారు 15 లక్షల మంది కాలేయ సమస్యలతో మరణి స్తున్నారని ఇలాంటి బాధితుల పట్ల కేజీ హెచ్‌లో మెరుగైన వైద్య సేవలు అందుబాటు లో ఉండటం గొప్ప విషయమన్నారు. జీర్ణకోశ వ్యాధు లు చరిత్రను పరిశీలిస్తే.. మానవాళి చరిత్రతో పాటే కొనసా గుతోంది. అన్నవాహిక, కడుపు, చిన్న/ పెద్ద ప్రేగులకు సంబంధించిన ఈ వ్యాధులు జీవనశైలి, ఆహారపు అలవాట్లు మరియు బ్యాక్టీ రియా వల్ల దీర్ఘకాలికంగా మారుతుం టాయి. ఆధునిక కాలం లో జంక్ ఫుడ్, ఒత్తిడి వల్ల ఇవి ప్రపంచవ్యాప్తం గా సర్వసాధారణ మయ్యా యి. అలాంటి వారికి కూడా ఖమ్మం కేజీహెచ్ లో ఆధునిక వైద్యం అందుబాటులో ఉండటం గర్వ కారణమన్నారు. దీంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మూత్రపిండ వ్యాధులను పరిశీలిస్తే..డయాబెటిస్, అధిక రక్తపోటు వంటి కారణాల వల్ల మూత్రపిం డాల పనితీరు క్రమంగా తగ్గి, చివరి దశలో డయాలసిస్ లేదా మార్పిడి అవసర మవుతుం ది. ప్రపంచ జనాభాలో 10 మందిలో ఒకరు, అంటే సుమారు 850 మిలియన్ల మంది ఈ వ్యాధితో బాధపడు తున్నారని అంచనావేస్తున్న నేటి రోజుల్లో ఖమ్మం కేజీహెచ్ లోఆధునాతన కిడ్నీ వైద్యం అందుబాటులోకి రావడాన్ని హర్షించారు.

